శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

దివ్యాంగులకు భరోసా వీపీఆర్ ట్రై సైకిళ్లు

- కొండాపురంలో 4, రూరల్ పరిధిలో ఒకరికి ట్రై సైకిళ్ల అందజేత
- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి - ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు,మార్చి 7,ప్రభాతవార్త-వైద్యం దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం నింపేలా ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను అందజేస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని వీపీఆర్ నివాసంలో అయిదు మంది దివ్యాంగులకు ఆయన ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు అందించారు. ఇందులో కొండాపురం మండలం తూర్పు యర్రబల్లి గ్రామంలో 4 దివ్యాంగులకు, నెల్లూరు రూరల్ పరిధిలో ఒక వ్యక్తికి ట్రై సైకిల్ అందజేశారు. దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల ద్వారా దివ్యాంగులు ఎవరి సాయం లేకుండానే బయటకు వెళ్లి స్వయం ఉపాధి పొందాలన్నారు. ఆత్మ విశ్వాసానికి వైకల్యం అడ్డుకాదని నిరూపించాలని దివ్యాంగులను సూచించారు. వారికి ఇచ్చిన ట్రై సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కండలేరులో 51.940 టీయంసీల నీటిమట్టం

రాపూరు, మార్చి 7, ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 51.940 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 240 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2240 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2680 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

పేదలకు సొంత ఇంటిని ఇవ్వడమే ప్రధాన లక్ష్యం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 7, ప్రభతవార్త పేదలకు సొంత ఇంటిని పూర్తి చేసి ఇవ్వడమే ప్రధాన లక్ష్యంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాల్లో జిల్లాలో గృహనిర్మాణాల పురోగతిపై అధికారులు, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆప్షన్ 3 క్రింద గుర్తించిన నాణ్యత లేని ఇళ్ల నిర్మాణాలను వెంటనే సరిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ ఇళ్ల నిర్మాణాల మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. పూర్తి చేసిన ఇళ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అధికారులు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకుంటూ ఆప్షన్ 3 ఇళ్లను వేగంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. వీలైనన్ని ఎక్కువ ఇళ్లను పూర్తిస్థాయిలో నిర్మించి పేదలకు అందించడమే లక్ష్యంగా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ పిడి మోహన్ రావు, డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

గత పాలకులది చెత్త పాలన - మంత్రి నారాయణ

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త -వైద్యం దొంతాలి డంపింగ్ యార్డును శనివారం సాయంత్రం మంత్రి నారాయణ పరిశీలించారు. చెత్త తొలగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం చెత్త ప్రభుత్వం అని, ప్రజలపై చెత్త పన్ను వేసి 153 లక్షల చెత్తను రాష్ట్రంలో వదిలి వెళ్ళిందని ఆయన విమర్శించారు. మున్సిపల్ వ్యవస్థను కూడా గత పాలకులు సర్వనాశనం చేశారని చెప్పారు. వైసీపీ చేసిన అవకతవకల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి 2025 అక్టోబర్ -2 నాటికి రాష్ట్రంలో చెత్తనంతా తొలగించాలని ఆదేశాలిచ్చినట్టు మంత్రి నారాయణ గుర్తు చేశారు. ఆయన నిర్దేశానుసారం 85 లక్షల చెత్తను తొలగించామని, గ్రౌండ్ లెవల్ కంటే కింద ఉన్న చెత్తను ఇప్పుడు తొలగిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 115 లక్షల టన్నుల చెత్తను తొలగించామని మిగిలిన చెత్తను జూన్ నాటికి తొలగిస్తామని వివరించారు. దొంతాలిలో 50 ఏళ్లుగా డంపింగ్ యార్డు ఉందని, ఇక్కడ 6.73 లక్షల టన్నుల చెత్త పేరుకుపోయిందని, వీలైనంత త్వరగా చెత్తను తొలగిస్తామని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో జిందాల్ కంపెనీ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను జిందాల్ కంపెనీ ఏర్పాటు చేస్తోందని, నెల్లూరుకు 100 కిలో మీటర్ల పరిధిలోని చెత్త అంతా ఈ ప్లాంటుకు తరలిస్తామని చెప్పారు. 2014 లోనే తమ ప్రభుత్వం 10 ప్లాంట్లను మంజూరు చేసి విశాఖ, గుంటూరు ప్లాంట్లను పూర్తి చేసిందని, అవగాహన లేక మిగిలిన ఎనిమిది ప్లాంట్లను గత ప్రభుత్వం నిలిపివేసిందని ఆయన విమర్శించారు. తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మరో ఆరు ప్లాంట్లు మంజూరు చేశామని, ఇప్పటికే నాలుగు ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. విజయవాడ, తిరుపతిలో కూడా ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రెండేళ్లలో 8 ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రాష్ట్రంలో రోజుకి 7 వేల టన్నుల చెత్త వస్తుందని, అందులో 6500 టన్నులు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు ఉన్నాయని, జపాన్‌లో 1000 ఉన్నాయని, అభివృద్ధి చెందిన దేశాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లతోనే చెత్త రహితం చేస్తున్నారని అన్నారు. ఏపీలో కూడా డంపింగ్ యార్డులే లేకుండా చేయాలన్నది సీఎం చంద్రబాబునాయుడి ఆలోచన అని, చెత్త రహిత రాష్ట్రంగా ఏపీని రోల్ మోడల్‌గా నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత అశోక్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, ఇంజనీరింగ్ అధికారులు, ఎమ్మార్వో రవికుమార్, టీడీపీ, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

చక్రస్నాన ఉభయం.. స్వామివారి అనుగ్రహం

- వైభవోపేతంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చక్నస్నానం
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు
- ఆధ్యాత్మిక శోభతో పులకించిన కొండ బిట్రగుంట

బిట్రగుంట మార్చి 7 ప్రభాతవార్త కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చక్రస్నాన ఉభయం స్వామివారి అనుగ్రహంతోనే సాధ్యమైందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు శనివారం ఉదయం స్వామివారికి అంగరంగ వైభవంగా స్నపన తిరుమంజనం, చక్రస్నానం జరిగాయి. ముందుగా స్వామి వారి కోనేరు వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు అర్చకులతో కలిసి చక్రతాళ్వారుకు కోనేరులో చక్ర స్నానం చేశారు. గోవింద నామ స్మరణల మధ్య కోనేరు ప్రాంగనం మార్మోగిపోయింది. అనంతరం కొండపై స్వామివార్లను వేమిరెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదాశిర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి వార్లకు చక్ర స్నానం మా చేతులమీదుగా నిర్వహించడం అదృష్టమన్నారు. ఇక ప్రతి బ్రహ్మోత్సవాల్లో చక్ర స్నానం ఉభయం తాము నిర్వహిస్తామన్నారు. చోళుల కాలం నాటి కోనేరును బాగు చేసి నిర్మించడం గొప్ప వరమని చెప్పారు. ఇది మాకు స్వామి వారి అనుగ్రహమని చెప్పారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషముగా ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలిమండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఈఓ ఆరవ. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని సత్కరించిన డెయిరీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త-విద్య : ఇటీవల నూతనంగా వైకాపా నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులుగా ఎంపికైన విజయాడెయిరీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శనివారం తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ,వైపాకా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నగరంలోని స్ధానిక రాంజీ నగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్బంగా కొండ్రెడ్డి ఎమ్మెల్సీ నిశాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందిచి ఘనంగా సత్కరించారు. పరిశీలకులుగా నియమితులైన కొండ్రెడ్డిని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు. అనంతరం నెల్లూరు నగరంలో పార్టీ బలోపేతానికి చేయ్యాల్సిన కృషి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిసేలా చేయటం తదితర అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంబేటి ఏసునాయుడు,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కండి

కమిషనర్ వైఓ.నందన్

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నవారిని పునరుజ్జీవులుగా చేసేందుకు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, క్రమం తప్పకుండా రక్తదానం చేయడాన్ని అలవాటుగా చేసుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ ఆకాంక్షించారు. నెల్లూరు సిటీ కాన్సిట్యూఎన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్(సివిఏపియు) నేతృత్వంలో పి4 కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలు సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ హాజరై శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం కార్పోరేషన్ డిప్యూటి డైరెకటర్ మాదురి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ మహిళా సిబ్బంది సూచనల మేరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా మారే గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానం చేయడం ద్వారా అత్యవసర స్థితిలో ఉన్నవారికి ప్రాణాపాయం తప్పుతుందని తెలిపారు. రెడ్‌క్రాస్ వైద్యాధికారి డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో ఇలాంటి ఆదర్శవంతమైన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని మన్నారు. రక్తదాన శిబిరంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వైస్ ఛైర్మెన్ జనార్ధన్‌రాజు,మోటీవేటర్ సాయిరాం,సివిఏపియుటీమ్‌ఇండియన్‌రెడ్‌క్రాస్‌సొసైటి సభ్యులు,వార్డ్ సచివాలయ కార్యదర్శులు, నెల్లూరు నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణలో ప్రపంచ స్థాయి రోటోటిక్ సర్జరీలు ప్రారంభం

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త -వైద్యం రోబోటిక్ సర్జరీ అనేది అత్యాధునిక సాంకేతికతతో జరిగే శస్త్ర చికిత్సా విధానం. వైద్యులు కంప్యూటర్ ఆధారిత రోబోటిక్ సిస్టమ్ సహాయంతో శరీరంలోని క్లిష్టమైన భాగాల్లో కూడా అత్యంత ఖచ్చితత్వంతో శస్త్ర చికిత్స చేస్తారు. నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో ప్రపంచ స్థాయి రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ 3-డీ హై- డెఫినిషన్ విజ్యువలైజేషన్, సర్జన్ పూర్తి నియంత్రణలో పని చేసే మల్టీ- ఆర్టిక్యులేటెడ్ రోబోటిక్ ఆర్మ్స్ ఈ రోబోటిక్ ప్రత్యేకతని, ఇందువలన అత్యంత ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, చిన్నకోత, తక్కువ రక్తస్రావం, వేగంగా కోలుకోవడం, తక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండటం, త్వరగా తిరిగి సాధారణ జీవితాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. పెద్దగాయం సర్జరీ భయం ఉన్న వారికి, త్వరగా కోలుకోవాలి అనుకునే వారికి, క్లిష్టమైన శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మెట్రో పాలిటన్ నగరాలలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ రోబోటిక్ టెక్నాలజీని కేవలం 7 లక్షల జనాభా ఉన్న నెల్లూరు నగరంలో ప్రారంభించినందుకు హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. లాభా పేక్షతో కాకుండా సామాన్యులకు కూడా ఈ రోబోటిక్ సర్జరీ సేవలు తక్కువ ఖర్చుకే అందుబాటులో ఉంటాయన్నారు. వైద్య రంగంలోని అధునాతన టెక్నాలజీ వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. త్వరలోనే ఆర్థోపెడిక్స్, క్యాన్సర్ విభాగాలలో కూడా రోబోటిక్ టెక్నాలజీ అందుబాటులో ఉంటుందన్నారు. రోబోటిక్ సమాచారంతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నారాయణ రోబోటిక్ సర్జన్ల బృందం డాక్టర్ వేదమూర్తి రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ మనోభిరామ్, డాక్టర్ మహిధర్‌రెడ్డి, డాక్టర్ కృష్ణ చైతన్యలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వైద్య విద్యాసంస్థల కో ఆర్డినేటర్ డాక్టర్ బిజురవీంద్రర్, డీన్ డాక్టర్ పి.శ్రీనివాసుల రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.ప్రభావతి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, రావులపల్లి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, ఆపరేషన్స్ హెడ్ డి.రామారావు, ఏజీఎం ఏసీ శేకర్‌రెడ్డి, వివిధ విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ వజ్రప్రహార్

- పలు ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు
- సరైన పత్రాలు లేని 106 వాహనాలు స్వాధీనం

నెల్లూరు క్రైమ్, మార్చి 7, ప్రభాతవార్త: ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పోలీస్ అధికారులు సిబ్బంది మెగా కార్డన్ డే నిర్వహించారు. జిల్లా ఎస్.పి.అజిత వేజెండ్ల ఆదేశాల ఆధ్వర్యంలో అదనపు ఎస్పి సిహెచ్ సౌజన్య సూచనలతో, నగరంలో టౌన్ ఏఎస్పి దీక్ష పర్యవేక్షణలో శనివారం పోలీస్ అధికార బృందం తనిఖీలతో పాటు డ్రగ్స్ నియంత్రణ చర్యలు చేపట్టింది. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా, జిల్లాలలోని అన్ని పోలీసు సబ్ డివిజన్‌లలో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ బాలాజీ నగర్ పిఎస్ పరిధిలో వెలుగచెట్టు సంగం, వెంకటాచలసత్రం పరిధిలో కాకటూరు గ్రామం, కావలి రూరల్ పిఎస్ పరిధిలో మద్దూరుపాడు, ఆత్మకూరు టౌన్‌లోని జ్యోతి నగర్, గూడూరు రూరల్ స్టేషన్ పరిధిలో ఇందిరమ్మ కాలనీ లలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ మెగా కార్డ్ అండ్ సర్చ్ ఆపరేషన్‌ను సంబంధిత సబ్ డివిజన్‌లలో డిఎస్పీ, అడిషనల్ ఎస్పీల ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, విద్యార్థుల హాస్టళ్లు, పీజీ నివాసాలు, చిన్న లాడ్జీలు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలోనూ పాత గంజాయి, నార్కోటిక్ కేసులలో ఉన్నటువంటి ముద్దాయిలను పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 290 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు, అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 1320 మంది వ్యక్తులను తనిఖీ చేశారు 360 వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 95 వాహనాలను గుర్తించారు. నేరాలకు సంబంధం ఉన్న వాహనాలను మరో 14 వాహనాలను మొత్తం 109 వాహనాలను సీజ్ చేశారు. పాత కేసుల్లో పరారీలో ఉన్న 8 మంది ముద్దాయిలను పట్టుకున్నారు. అక్రమంగా కలిగి ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న ముగ్గురు వ్యక్తులను స్పాట్‌లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారికీ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి తదితర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ మెగా కార్డన్ డేలో అడిషనల్ ఎస్.పితో పాటు టౌన్ ఏఎస్పి, అన్ని సబ్ డివిజన్ల ఎస్‌డిపిఓలు, అన్ని సర్కిల్ సిఐలు, ఎస్ఐలు, ఈగల్ టీం, సిఐ, ఆర్, అన్ని పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహిళా సాధికారత వారోత్సవాలు

- విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్పి

నెల్లూరు క్రైమ్, మార్చి 7, ప్రభాతవార్త జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, మహిళా పోలీసుల ఉత్సాహంతో విజయవంతమైన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఓపెన్ హౌస్ - మహిళా పోలీసులకు ఆటల పోటీలు జరిపారు. విద్యార్థులకు పోలీసు వ్యవస్థపై అవగాహన కల్పించి నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఎస్పీ బహుమతులు అందజేశారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ డా. ఆజిత వేజెండ్ల ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య సూచనలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మహిళా సాధికారత వారోత్సవాలు వారం పాటు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు, మహిళా పోలీస్ సిబ్బందికి పలు అవగాహన కార్యక్రమాలు, ఓపెన్ హౌస్, ఆటల పోటీలు నిర్వహించగా, పాల్గొన్న వారిలో మంచి ఉత్సాహం కనిపించింది. శనివారం నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని, ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులు, మహిళా పోలీస్ సిబ్బందికి బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్పీ ఆధ్వర్యంలో అధికారులు, మహిళా సిబ్బంది, విద్యార్థులు కలిసి పెన్నా బ్యారేజ్ వద్ద బెలూన్స్ విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీస్ బ్యాండ్ షో అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ ఏఎస్పి దీక్ష, ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్, ఏఓ చంద్ర మౌళి, పే సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ బ్యాండ్ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జొన్నవాడ శ్రీకామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో

వందల మంది మహిళలతో ఘనంగా సౌందర్యలహరి పారాయణం
ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చి మార్చి 7 ప్రభాతవార్త పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో గురువాయూర్ నుండి జొన్నవాడ వరకు పైడా పద్మవతి బృందం అద్యాత్మిక ప్రయాణం సాగింది. జగద్గురు ఆదిశంకరాచార్య లు రచించిన సౌందర్య లహరి పారాయణంతో అమ్మవారి అనుగ్రహం కోసం చేసిన ఈకార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఆలయ అధికారులు,అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో నిర్వహించిన " సౌందర్య లహరి మరియు మూక పంచశతి " పారాయణ కార్యక్రమంలో పాల్గోనడం పూర్వ జన్మశకృతంగా భావిస్తున్నానని ఆమె పేర్కున్నారు. 500 మంది మహిళలు సౌందర్య లహరిని పారాయణమనే అద్భుత ఆధ్యాత్మిక ఘటాన్ని వీక్షించిన ఎంపి,ఎమ్మెల్యే నిర్వాహకులను ప్రశంసించారు. జొన్నవాడ కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో ఈకార్యక్రమాన్ని నిర్వహించిన పైడా పద్మశ్రీ బృందాన్ని వేమిరెడ్డి దంపతులు ప్రత్యేకంగా అభినందించారు. శృంగేరి పీఠం వారి ఆన్‌లైన్ క్లాసుల ద్వారా శిక్షణ పొంది సామాన్య ప్రజలకు సౌందర్యలహరిని చేరువ చేస్తున్న నేరెళ్ళ బృందం కృషితో ఇప్పటికి జనవరిలో గురువాయుర్‌లో మొదటి కార్యక్రమం జరగగా రెండు వ కార్యక్రమం జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నదిలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కొండూరు పద్మవతమ్మకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆలయ మర్యాదలతో శాలువాలు కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన పైడా రవీంద్ర, కోడలు పైడా పద్మశ్రీ లను ఎంపి ,ఎమ్మెల్యే అభినందించారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగరసు ధాకర్, జొన్నలగడ్డ వరలక్ష్మీ, సూరాయపాళెం ప్రత్యూషా, మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య తదితరులు పాల్గోన్నారు,

శివుని బొమ్మ గీసి ఇంటర్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్

సాధించిన జస్వంత్‌ని అభినందించిన వేమిరెడ్డి దంపతులు

బుచ్చి మార్చి 7 ప్రభాతవార్త 12 సంవత్సరాల యవస్సు లో అతిపెద్ద శివుడి ప్రతిమను గీసి అబ్బురపరిచిన నెల్లూరు స్టాన్‌హస్ పేట కు చెందిన వాయుగుండ్ల వెంకట లక్ష్మీకుమారుడు జస్వంత్‌ని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిఅభినందించారు. జస్వంత్ కుమార్ పెన్సిల్‌తో 70 చాట్సెతో 20 +10 పీట్స్ కొలతలతో శివును ప్రతిమ ను గీచి ఇంటర్‌నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్సు చోటు సంపాదించాడు. ఈ ప్రతిమను జొన్నవాడల ఆలయంలో ప్రదర్శించాడు. ప్రతి ఒక్కరు ఆ బాలుడ్ని అభినందించారు.

అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి మృతికి నివాళులు అర్పించిన విపిఆర్ దంపతులు



నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త-వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి అన్వర్ జాన్ మృతి పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ నివాళులు అర్పించారు. శనివారం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడవగా నెల్లూరులోని అబ్దుల్ అజీజ్ ఇంటికి వెళ్లి అన్వర్ జాన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. అబ్దుల్ అజీజ్ ని, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

పెండింగ్ కేసులపై దృష్టి పెట్టాలి

- నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైమ్, మార్చి 7, ప్రభాతవార్త : జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో శనివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంను నిర్వహించారు. స్మార్ట్ పోలీసింగ్ ద్వారా ఆధునిక సాంకేతికత, డేటా విశ్లేషణ, సీసీటీవీ నిఘా, డ్రోన్లు మరియు డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లను వినియోగించి నేరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించవచ్చని తెలిపారు. గ్రీవెన్స్ పిటిషన్లను తక్షణమే పరిష్కరించాలని, డయల్ 112 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని సూచించారు. ఓపెన్ డ్రింకింగ్ ద్వారా నేరాలను నియంత్రించవచ్చని, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా పెంచి, అతిక్రమిస్తున్న వారి బెయిల్ రద్దు చేయించి కోర్టు ద్వారా మరలా రిమాండ్‌కు పంపించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రోన్ సర్వైలెన్స్ విరివిగా చేయాలని ఆదేశాలు. అదే విధంగా ముఖ్యమైన అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, తప్పక ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. అనుమానిత ప్రాంతాలలో కార్డన్ ఆపరేషన్స్ నిర్వహించాలని, మిస్సింగ్ కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే చేధించాలని ఆదేశాలు జారీ చేశారు.

- విలేజ్ విజిట్ అందరూ తప్పక చేయాలని ఆదేశాలు : విలేజ్ విజిత్ తప్పక చేయాలని ఎస్పి అజిత వేజెండ్ల ఆదేశించారు. తద్వారా రాబోయే సమస్యలను పరిష్కరించవచ్చున్నారు. రాత్రి పూట అన్ని స్టేషన్లలలో గస్తీలు ముమ్మరం చేయాలనీ, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచనలిచ్చారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సెక్షన్ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, ఇతర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చోరి కేసులో ముద్దాయిలు అరెస్టు

- 153 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 63 వేలు నగదు రికవరీ

నెల్లూరు క్రైమ్, మార్చి 7, ప్రభాతవార్త: నెల్లూరు నగరం నడిబొడ్డున సంచలనం రేపిన దొంగతనం కేసులో ముద్దాయిలను చిన్న బజారు పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేయగలిగారు. చోరీ జరిగిన వారం రోజుల లోపల ముద్దాయిలను పట్టుకుని సొత్తును రికవరీ చేయడంతో చిన్న బజారు పోలీసులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటనపై శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర ఏఎస్పీ దీక్ష వివరాలను వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు ఆటంబాకు నాగరత్న అనే ఒంటరి మహిళ స్థానిక విఆర్‌సి కూడలి సమీపంలో టిఫిన్ దుకాణం నిర్వహిస్తుంటారు. గత నెల 28వ తేదీ అర్ధరాత్రి ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు ఇంటి వెనుక వైపు నుండి లోనికి ప్రవేశించి నాగరత్నమ్మను బెదిరించి, తాళ్లతో కట్టేసి ఇంట్లోని బీరువాలో ఉంచిన 160 గ్రాములు బంగారు ఆభరణాలు, రూ. 1,50,000 నగదు దోచుకుని వెళ్లారు. బాధిత మహిళ ఫిర్యాదుతో చిన్న బజారు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో, నగర ఏఎస్పి దీక్ష పర్యవేక్షణలో చిన్న బజారు సీఐ చిట్టెం కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం, మట్లపాలెం కు చెందిన తోటకూర రామకృష్ణ రాజు అలియాస్ రాజేష్, బిట్రగుంటకు చెందిన మారుబైన మాల్యాద్రి అలియాస్ మాలి, అలియాస్ బిట్రగుంట బాబాయ్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నాగరత్న ఒంటరిగా ఉంటుండం, తన వద్ద బంగారు ఆభరణాలు ఉండడాన్ని గమనించిన స్థానికుడైన ఒక వ్యక్తి ముద్దాయిలకు సమాచారం ఇచ్చి దొంగతనానికి ప్రేరేపించినట్లు కూడా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో చోరీచేసిన సొత్తుతో పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు నిందితులను స్థానిక వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ వంతెన సమీపంలో చిన్న బజారు సీఐ కోటేశ్వరరావు, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీచేసిన సొత్తులో 153.4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 63వేలు నగదు రికవరీ చేశారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన సీఐ కోటేశ్వరరావు, ఎస్సై కిషోర్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు సురేష్ బాబు, నజ్మల్ హుస్సేన్, కానిస్టేబుళ్లు శ్యాంప్రసాద్, సుబ్బారావు, వర్ధన్, షేక్ మొహమ్మద్, హోంగార్డు రామాంజనేయులు, పిసిఆర్ సిబ్బంది శ్రీకాంత్, షేక్ వలీలను ఎస్పీ అజిత వేజెండ్ల, నగర ఏఎస్పి దీక్ష ప్రత్యేకంగా అభినందించారు.

ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌కు మాతృ వియోగం

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త –వైద్యం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆయన మాతృమూర్తి అన్వర్ జాన్(72) శనివారం కన్ను మూశారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు. నెల్లూరు నగరంలోని హరనాదపురంలోని అబ్దుల్ అజీజ్ నివాసం నుంచి రేపు మధ్యాహ్నం 12గంటలకు ఆమె అంత్యక్రియలు ప్రారంభం అవుతాయి. ఫతేఖాన్ పేటలోని మస్జీద్ ఏ కలాన్‌లో అంత్యక్రియలు జరుగును.

ఆత్మకూరు విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించిన టెక్నికల్ డైరెక్టర్

ఆత్మకూరు, మార్చి 7, ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణంలోని 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ను శనివారం విద్యుత్ శాఖ తిరుపతి ప్రధాన కార్యలయ విద్యుత్ టెక్నికల్ డైరెక్టర్ గురవయ్య పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన బస్‌స్టేషన్‌లోని అన్ని పవర్ పాయింట్లను పరిశీలించి వాటి పనితీరును తనిఖీ చేశారు. కార్యాలయంలో ని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే విద్యుత్ విభాగాలను పరిశీలించుకోవాలని, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌తోపాటు నెల్లూరుపాళెంవద్దనున్న ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తుకేంద్రాన్ని కూడా పరిశీలించారు.అనంతరం విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నూతన సబ్‌స్టేషన్‌ల ఏర్పాటు , విద్యుత్ తీగలు, వాటకి సంబంధింఇన పరికరాలు కావాల్సి న వాటి వివరాలు సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ డిఇ భాను నాయక్,, ఎడిఇ చిన్నస్వామి నాయక్, ఎంఅండ్‌పి ఇఇ లక్ష్మీనారాయణ, ట్రాన్స్‌ఫార్మర్ డిఇ , ఉదయగిరి ఎడిఇ ,ఇతర ఎఇలు, ఎల్‌ఐ, లైన్మెన్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పారుదల సోన కాలువ ఆక్రమణపై రైతుల ఆవేదన

చిల్లకూరు, మార్చి 7, ప్రభాతవార్త : మండలంలోని చింతవరం గ్రామానికి చెందిన పారుదల సోనకాలువను, సాగరమాల రోడ్డు నిర్మాణం కోసం ఆక్రమించి పూర్తిగా పూడ్చి నిర్మాణాలు చేపట్టగా సుమారు 300 ఎకరాలుకు సాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురైన రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌కి తెలియజేయగా ఎమ్మెల్యే ఇరిగేషన్, ఎన్ హెచ్ అధికారులతో మాట్లాడడంతో అధికారులు శని వారం పారుదల కాలువను పరిశీలించారు. ఆక్రమ ణలో ఉన్న ప్రాంతాన్ని తాత్కాలికంగా నీరు ప్రవహించడానికి ఏర్పాట్లు చేసారు. సాగరమాల ప్రాజెక్ట ఉద్యోగి ప్రసన్నకుమార్ రెడ్డి రైతులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ నిర్మాణాలను కొనసాగిస్తామన్నారు. అయితే రెవెన్యూ శాఖ అధికారులతో సోమ వారం వచ్చి ఆక్ర మణలో ఉన్న కాలువను సర్వే చేయిస్తామని హామీ ఇచ్చారు.చింత వరం, కొత్తపాలెం టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఇరిగేషన్ శాఖ ఏఈ ఫరూక్, నాగరాజు, ఎన్ హెచ్ పి డి, తదిత రులు పాల్గొన్నారు

రాష్ట్ర విలువిద్య పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త–విద్య : శనివారం జిల్లా అర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక మూలాపేటలోని లిటిల్‌ఏంజల్స్ ఆర్చరీ అకాడమిలో రాష్ట్ర విలువిద్య పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను చేపట్టారు. ఈపోటీల్లో ముఖ్యఅతిధిగా జిల్లా క్రీడాధికారి పాండురంగారావు పాల్గొని ప్రారంభించారు. మినీ అండర్15 ఇండియన్ రౌండ్ బాలురవిభాగంలో జి.మహిధర్, వి.మోక్షిత్‌సాయి, టి.దాత్విక్‌రెడ్డి, జి.హరిహరన్, జి.మోక్షిత్‌రెడ్డి, బాలికల విభాగంలో పి.ఆలియా, ఎం. కౌషికి, లాస్య, ప్రీతి, షఫియా సల్తానా, యశస్విలు ఎంపికైయ్యారు. మిని అండర్15 రికర్వ్ రౌండ్‌లో బాలుర విభాగంలో అక్షయ్‌మహదేవ్, గృష్ణేశ్వర్‌కుమార్ సింగ్, చరిత్, జిగ్నేష్, బాలికల విభాగంలో దిత్యా చండిక, నిష్విత‌లు ఎంపికైయ్యారు. కాంపౌండు రౌండ్‌లో బాలుర విభాగంలో ఏ.ఆశ్రిత్, బాలికల విభాగంలో కె.జననీరెడ్డిలు ఎంపికైయ్యారు. ఎంపికైన ఈ జట్లు ఈనెల 11నుండి నూజివీడులో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్ష్య కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చాట్ల రాజేష్, కోచ్‌లు వి.భరద్వాజ్, శివశంకర్, సాయి కిరణ్, హారతి తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్లు వృత్తి నైపుణ్యాలను పెంపొందిచుకోవాలి

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : కార్పెంటర్లు సమాజంలో వృత్తి నైపుణ్యతను పెంచుకొని ముందుకు సాగాలని ఆర్‌విడిఎస్ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక రామ్మూర్తి పేట ఆర్‌విడిఎస్ కార్యాలయంలో ఇబ్కో సంస్థల సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కార్పెంటర్స్ పనివారికి వృత్తి నైపుణ్యతపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆర్‌విడి ఎస్ సంస్థ అధ్యక్షులు మద్దెల వెంకటేశ్వర్లు కార్పెటర్స్ పనివారు వృత్తిలో నైపుణ్యతను పెంచుకొని ప్రభుత్వ పదకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదిగి ముందుకు సాగాలని కోరారు. లోక్ అదాలత్ సభ్యులు మాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్పెంటర్ ప్రభుత్వాలు అందించే ఈ శ్రమ కార్డు ఇన్సురెన్స్ ఆయూష్మాన్ భారత్ హెల్త్‌కార్డు, పిఎం విశ్వకర్త యోజన పనివారికి ప్రభుత్వాలు మంజూరు చేయువివిధ పతకాలను పొంది ముందుకు సాగాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రవికుమార్ స్కిల్ డెవలప్‌మెంటు ట్రైనర్ దివ్య,కార్పెంటెర్స్ పాల్గొన్నారు.

విద్య, వైద్యం ఉపాది ప్రజలందరికి అందించాలి

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : విద్య, వైద్యం ఉపాధి ప్రజలందరికి అందించాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకురాలు ఎల్.శ్యామల కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో 8వ వార్డు మున్సిపల్ పాఠశాలలో జిల్లా నయకులు ఎల్.శ్యామల అధ్యక్షత వహించి మాట్లాడారు. విద్య, వైద్యం ప్రజలందరికి ఉచితంగా అందాలని టీవీలు, సినిమాలు, సెల్‌ఫోన్లలో వచ్చే విష సంస్కృతి వల్ల బాలికలు, ముసలివారిపై జరుగుతున్న దాడులకు మద్యం, డ్రగ్స్, గంజాయి వంటివే కారణం అవుతున్నాయని తెలిపారు. కావలి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తెచ్చే విధంగా జీవితాలను మలుచుకోవాలని సమాజంలో జరుగుతున్న ఆకృత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏఐఎఫ్‌టియున్యూజిల్లా నాయకులు ఎల్.లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మహిళలకు. పిల్లలకు దేశాలకు నష్టం కలిగించే సామ్రాజ్య వాదుల యుద్ధోన్మాద దాడులను వ్యతిరేకించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, రాజేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 7, ప్రభాతవార్త : నెల్లూరులోని మూలపేట ఈఎస్‌ఆర్‌ఎం పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయునులను శాలువాలతో సత్కరి ంచారు. అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత కందికట్ల రాజేశ్వరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులను అధిగమిస్తున్నారని తెలిపారు. తమ హక్కులు బాధ్యతలు కోసమే కాకుండా పరస్పరం సహకరించుకునే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. సేవా గుణం వలన మహిళా శక్తి సంఘటితం కావడమే కాకుండా అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు గంటా విజయశ్రీ, మిదతల రమేష్, సీహెచ్ పద్మావతి, నాగలక్ష్మీ, వరలక్ష్మీ, ఏవీ సుబ్బయ్య, కందుకూరు శివకుమార్, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త –వైద్యం : ఇండియన్ రెడ్ క్రాస్ స్పాస్టిక్స్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు స్పాస్టిక్స్ సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీ దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజు మహిళలు అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని, పూర్వం రోజులలో కేవలం గృహిణులుగా మిగిలిపోయిన స్త్రీలు మరి కొంత మంది వ్యవసాయ రంగంలో ఉండేవారు అని ప్రస్తుతం అన్ని రంగాలలో కూడా మహిళలు రాణించగలుగుతున్నారని మహిళా సమాజం మారడానికి ప్రభుత్వాలు కూడా చాలా అవకాశాలు కల్పిస్తున్నాయని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా మహిళలు పురోగతి సాధించగలరని తెలిపారు. ఇప్పటికే మహిళలు శాస్త్ర సాంకేతిక రంగాలను, రాజకీయాలను శాసించడంలోను, అంతరిక్ష యానంలోనూ పురోగతి సాధించారని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ మహిళలందరికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. రెడ్ క్రాస్ స్పాస్టిక్స్ సెంటర్ నందు మహిళా దినోత్సవంను నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించినటువంటి స్పీచ్‌థెరపిస్ట్ దేవరాల విజయ లక్ష్మీ స్పాస్టిక్ సెంటర్ మహిళా సిబ్బందికి ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పాస్టిక్స్ సెంటర్ చిన్నారులు వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో లైన్‌మెన్‌లే కీలకం

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : సమాజంలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సేవలు నిరాటంకంగా అందించడంలో లైన్‌మెన్‌ల పాత్ర అత్యంత కీలకమని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి పేర్కొన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం ఆరవ జాతీయ లైన్‌మెన్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ప్రాణాలు కాపాడే వెంటిలేటర్లు, రైతుల పొలాల్లో నీటిని పంపించే మోటార్లు, పరిశ్రమలు నడిపే యంత్రాలు వంటి అనేక సేవలు విద్యుత్‌పై ఆధారపడి ఉన్నాయన్నారు. ఇటువంటి విద్యుత్ సేవలను నిరాటంకంగా అందించడంలో లైన్‌మెన్‌లు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అందువలనే ప్రపంచ వ్యాప్తంగా లైన్‌మెన్‌లను అన్‌సంగ్ హీరోస్ ఆఫ్‌ది పవర్ సెక్టార్ అని పిలుస్తారన్నారు. ముఖ్యంగా లైన్‌మెన్‌లు తమ విధులు నిర్వహించే సమయంలో భద్రతా నియమాలను పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేస్తే వారి కుటుంబాలే అంధకారంలో పడే పరిస్థితి వస్తుందన్నారు. అటువంటి సేవలు అందించే లైన్‌మెన్‌లకు జాతీయ స్థాయిలో లైన్‌మెన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఉద్యోగులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఈఈ శేషాద్రి బాల చంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయ రెడ్డిలు పాల్గొని పలు సూచనలు చేశారు. కోవూరు ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ట్రాన్స్‌కో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు క్రమశిక్షణతో చదివి మంచి పేరు తీసుకొని రావాలి

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : బాలికలు స్వీయ క్రమశిక్షణ, విలువలను కలిగి చక్కగా చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలని కావలి డిప్యూటి ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో సోషల్ వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ కాంప్లెక్స్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో చేవూరు శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్య, స్వీయ క్రమశిక్షణలు మాత్రమే మహిళా సాధికారతకు సాధనాలని తెలిపారు. కావి రెడ్‌క్రాస్ పి4 పథకం కింద దత్తత తీసుకొన్న హాస్టల్ ప్రాంగణంలో విద్యార్థినులకు ఉపన్యాసం, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రెడ్‌క్రాస్ ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి హస్టల్‌ల రెడ్‌క్రాస్ చేపడుతున్న ట్యూషన్, ఇతర సదుపాయాలను చక్కగా వినియోగించుకొన పదవ తరగతి, ఇంటర్ మీడియట్ విద్యార్థులు మంచి మార్కులు సాధించిన వారికి భవిష్యత్తులో చదువుకు తగిన సాయం అందిం చగలమని తెలిపారు. గ్రీన్‌హా ండ్స్ సేవా సంస్థ అద్యక్షురాలు వేమూరి గాయత్రి గాయని ఉమా శర్మ, కౌసరలు విచ్చేసి తమ సందేశాలను అందించారు. అనం తరం కేట్‌కటింగ్ చేసి తినిపిం చుకొన్నారు. రెడ్‌క్రాస్ హాస్టల్ కమిటీ అభివృద్ధి కమిటి సభ్యులు సోమశిల స్వర్ణలత, బొరెడ్డి రజని ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు ప్రసూన, సునీత, మంజుల టీచర్లు శీరిష, లలిత, హిమబిందు, సంకీర్తన తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికి ప్రేమ సాగర్ రెడ్డి సేవలు మరువలేం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

వెంకటాచలం మార్చి 7 ప్రభాతవార్త జన్మభూమిని, కన్నతల్లిని, ఎప్పటికీ మరువకూడదని, ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్న జన్మభూమి రుణం తీర్చుకోవడంలో ప్రేమ సాగర రెడ్డి సేవలు మరువలేమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోనే నిడుగుంట పాలెం గ్రామంలో వనమాల ప్రేమ సాగర్ రెడ్డి సహకారంతో చెన్నై శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు అభినందనీయమన్నారు. మారుమూల గ్రామమైన చిన్న పల్లెటూర్లో జన్మించిన ప్రేమ సాగర్ రెడ్డి అంచలచలుగా ఎదిగి అమెరికాలో వైద్యరంగంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇప్పటికే ప్రేమ సాగర్ రెడ్డి ట్రస్ట్ ద్వారా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పది రోజులు పాటు నిర్వహించి వైద్య శిబిరంలో 1200 మందికి కంటి ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడు కంటి చూపుతో ఇబ్బంది లేకుండా ఉండాలని సంకల్పంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

వాదోపవాదాల మధ్య ముగిసిన ఆఖరి సమావేశం

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : కోవూరులోని గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో ఆఖరి సర్వసభ్య సమావేశాన్ని గ్రామ సర్పంచ్ విజయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి విషయాలు, టెండర్,విషయాల్లో వైసీపీ వార్డు సభ్యుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి టీడీపీ వారు సభ్యులతో వాదోపవాదాలు వేసుకు న్నారు. టెండర్ విషయంలో నిర్దేశించిన నాణ్యతా ప్రమా ణాలు సక్రమంగా పాటించడం లేదని ఈ సందర్భంగా అనూప్‌రెడ్డి, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు వేసుకున్నారు. గంధరగోళ వాతావరణం మధ్య పారిశుధ్య సిబ్బందికి జీతాలు పెంచేందుకు ఏకగ్రీవంగా ఆమోదం చేశారు. అనంతరం సీనియర్ టీడీపీ వార్డు సభ్యులు అశోక్‌కుమార్, మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ మమ్మల్ని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ 20 నెలల కూటమి పాలనలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిల సహకారంతో ఊహించని విధంగా అభివృద్ధి పనులు చేశామన్నారు. రానున్న రోజుల్లో కోవూరు పంచాయతీని మున్సిపాలిటీ దిశగా తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే శాసనసభలో చర్చించారన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను సన్మానించారు.

విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం వద్దు

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని ఏపీఎస్‌పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ కె. గురవయ్య తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సబ్‌స్టేషన్‌లో సరఫరా వ్యవస్థ, నిర్వహణ పనులను నిశితంగా పరిశీలిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యుత్ అంతరాయం తగ్గించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ సిబ్బందికి ఈ సందర్భంగా ఆదేశాలు ఇచ్చారు. విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చూపరాదన్నారు. అనంతరం కోవూరు డివిజన్ ఆఫీస్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో విద్యుత్ వినియోగదారులకు నిరాటంకంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రీ మాన్సూన్ తనిఖీలను సమయానికి పూర్తి చేసి విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల రెవెన్యూ వసూళ్లను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి, డీఈ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళి, డివిజన్ పరిధిలోని డీఈలు సతీష్, వెంకటేశ్వర్లు, సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు ఉన్నారు.

వేసవికాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

కోవూరు మార్చి 7 ప్రభాతవార్త వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలో ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు సర్పంచులు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయంతో ముందుకు సాగాలని మండల పరిషత్ అధ్యక్షురాలు టి పార్వతి పేర్కొన్నారు కోవూరు లోని మండల పరిషత్ సర్వసభ సమావేశ మందిరంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు పర్యావరణ నిర్వహించే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు రానున్న సమా వేశానికి మండలంలోని అన్ని ప్రధాన శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా మండలంలోని అనేక పంచాయతీలలో దోమలు బెడదఎక్కువగా ఉందని దీనిపై కూడా సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో కోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఇంకా ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయలేదని దీనిపైన అధికారులు దృష్టి పెట్టాలన్నారు అదేవిధంగా రెండవ కారుకు ఎంత మేర నీటి విడుదల చేస్తారో కూడా అధికారులు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద ఏపీఎం సుబ్బరాజు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండలం లోని ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనహితవాత్సల్యలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త–విద్య : నగరంలోని స్థానిక వనంతోపు సెంటర్‌లోని జనహిత వాత్సల్య ఆశ్రమంలో శనివారం ఏపీ హంస ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు స్పోర్ట్స్, గేమ్స్, పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి భహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, అదనపు వైద్యశాఖ అధికారి డాక్టర్ ఖాధర్‌వల్లి , ఆశ్రమ నిర్వహణ కార్యదర్శి సాంబశివరావులు పాల్గొని జెండా ఊపి క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతు ఆవ్రమంలో చాన్నారులు, వృద్ధుల మధ్య మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశ్రమంలో వారికి బోజనస దపాయాన్ని కల్పించిన ఎనెల్‌హాస్పిటల్ చైర్మన్ కే.దశరధనాగేంద్ర ప్రసాద్ సేవలు స్పూర్థిదా యకమన్నారు.ప్రతి ఒక్కరూ వేరోకరికి సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, గౌరవ అధ్యక్షులు ఆర్.ఇందిరా, గౌరవ సలహాదారులు అరవ పరిమళలు మాట్లాడుతు ఈ వేడుకలు విజయవంతానికి కృషిచేసినఅందరికి ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో ఇటువంటికార్యక్రమాలను మరిన్ని చేయనున్నామన్నారు. అనంతరం భారీ కేక్‌ను కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. విజేతలకు ఎనెల్ హాస్పిటల్ చైర్మన్ దశరధనాగేంద్ర ప్రసాద్, నూరాలజిస్టు డాక్టర్ లావణ్య, ప్రధానోపాధ్యాయులు నాగరాజులు బహుమతులు అందించారు.డాక్టర్ వై.వెంకటేశ్వర్లు, చక్రవర్తి,అరు ణారాణి, వై.వెంకటేశ్వర్లు, నాగరాజమ్మ, జంగాశ్రీనివాసులు, వరలక్ష్మీ, లక్ష్మీకాంతమ్మ, రోజ్‌మేరీ, టిడి ఉషారాణి, కుసుమకుమారి, మల్లేశ్వరి, వరిగొండశ్రీదేవి, సుజాత, శేషగిరిరావు, విజయ్‌కుమారి, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఆఫీసర్‌గా తిప్పిరెడ్డి కొండారెడ్డి

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : కావలి వెంగలరావునగర్ శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయులు, టెన్ ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డికి ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. 10 ఆంధ్రా నావెల్ యూనిట్ ఎన్‌సిసి నెల్లూరు కార్యాలయంలో శనివారం జరిగిన వార్షిక సంయోజన ఏప్రిల్‌నెలలో జరగబోయేటువంటి యాన్యేవల్ ట్రైనింగ్ క్యాంపు తదితర విషయాలపై కమాండర్ గణేష్ గోదం గవే ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్‌సిసిలో థర్డ్ ఆఫీసర్ ర్యాంకును రద్దు చేశారని, అందరిని థర్డ్ నుంచి సెకండ్ ఆఫీసర్‌గా ప్రమోట్ చేయడం జరిగిందని తెలిపారు. పదోన్నతి పొందిన అందరి ఏఎన్‌ఓలకు ఆయన బుజకీర్తులు దరింపచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎన్‌ఓలు ఎన్‌సిసిక మెన్నుముక లాంటివారని బలంగా ఉండి క్యాడెట్లకి యూనిట్‌కి మధ్య అనుసంధానంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అభినందించారు. ఆర్‌డిసికి ఎంపిక అయిన క్యాడెట్ వికాస్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో పిఐ సిబ్బంది యూనిట్ సిబ్బంది, ఏఎన్‌ఓలు, సిటిఓలు ఎన్‌సిసి యూనిట్ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

కార్పోరేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుక

నెల్లూరు కార్పోరేషన్, మార్చి 7 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయాలు అదనపు కమిషనర్ హిమబిందు ఆధ్వర్యంలో వేడుకలను శనివారం నిర్వహించారు. మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ నగరపాలక సంస్థ వివిధ విభాగాల మహిళా అధికారులు మాట్లాడారు. అనంతరం వారందరిని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల మానిటరింగ్ బృందం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ప్రత్యేకంగా సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అకర్షణగా నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ మాతృమూర్తి నాంచారమ్మ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా నగరపాలక సంస్థ మేయర్ దేవరకొండ సుజాత భర్త అశోక్ హాజరై మహిళా సాధికారత గురించి వివరించారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్న విదానం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వివిద అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం శేషగిరిరావు, మలేరియా విభాగం అధికారి డాక్టర్ జిజియా, ఇంజనీరింగ్ విభాగం డిఈ సుదేష్ణ, అన్ని విభాగాల మహిళా అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లీమ్‌ల స్మశానవాటికకు స్థలం కేటాయించండి

ముత్తుకూరు, మార్చి 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ముత్తుకూరులోని ముస్లీమ్ లకు వున్న స్మశానవాటిక సరిపోవడం లేదని, తమ స్మశాన వాటిక సమీపంలో వున్న 3 ఎకరాలను ముస్లీమ్‌ల స్మశాన వాటిక కోసం కేటాయించాలని సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి జాతీయ ముస్లీమ్ మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీవుల్లా ఆధ్వర్యంలో ముస్లిమ్ సోదరులు విన్నవించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముత్తుకూరులో మూడు మసీదులు వున్నాయని తెలిపారు. అయితే ముస్లిలు మరణిస్తే ఖననం చేయడానికి వున్న స్మశానం సరిపోడం లేదని, వర్షం వస్తే శవాలు పూడ్చిన గుంటల్లో వర్షనీరు చేరి ఇబ్బందిగా ఉందన్నారు. అందువల్ల తమ స్మశానానికి సమీపంలో వున్న 3 ఎకరాలను తమకు కేటాయిమాచాలని ఎమ్మెల్యేని కోరామని ముస్లీమ్ సోదరులు తెలిపారు. అలాగే ఈద్గాకు కూడా స్థలం సరిపోవడం లేదన్నారు. అందుచేత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమెహన్ రెడ్డి చొరవ తీసుకుని తమకు స్మశానం కోసం స్థలం కేటాయించి హిందూ స్మశానవాటికను అభివృద్ధి చేసినట్టు ముస్లిమ్ ల స్మశాన వాటికను సీఎస్ ఆర్ ఫండ్ తో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేని కోరుతూ వినతి పత్రం అందజేశామని ముస్లీమ్ మత పెద్దలు షేక్ మహబూబ్ బాషా తెలిపారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలాంగా స్పందించి ముత్తుకూరు తహసీల్దార్‌కి ముస్లిమ్‌ల స్మశానం కోసం స్థలం కేటాయించాలని సిఫార్స్ చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవెట్ కరీం సాయుబ్, షేక్ పర్వీన్ భాషా, షేక్ సయ్యద్, నవీద్ భాషా, షేక్ మాబూ భాషా, షేక్ చాన్‌భాషా, బేల్దారి చాన్‌భాషా పాల్గొన్నారు.

ఉత్సాహంగా మహిళల క్రీడా పోటీలు

- మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు పోటీల నిర్వహణ

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 7, ప్రభాతవార్త శారీరక, మానసిక ఆరోగ్యం ప్రతీ ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమని, ధృఢంగా ఉంటేనే వ్యక్తిగత, వృత్తి జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్జీవో మహిళా విభాగం ఛైర్‌పర్సన్, నవోదయ ఆధ్వర్యంలో స్థానిక, ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఏపీ ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంఅంటే మన శక్తిని ప్రపంచానికి చాటి చెప్పడం అన్నారు. విజేతలకు ఈనెల 8న జరిగే మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు, జిల్లాలోని శాసనసభ్యుల చేతుల మీదగా నెల్లూరు ఏపీ ఎన్జీవో హోం భవనంలో అందజేస్తామని తెలిపారు. అనంతరం ఖోఖో, కబడ్డీ, పరుగు పందెం, ఛైర్,రింగ్ ఆట,అథ్లెటిక్స్, షాట్‌పుట్, బ్యాడ్మింటన్ చెస్,ముగ్గుల పోటీలు వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బందారుపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కిరణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ, ఆర్గనైజ్ సెక్రెటరీ లక్కాకుల పెంచలయ్య, ఉపాధ్యక్షులు ఈదురు కరుణమ్మ, జాయింట్ సెక్రెటరీ పి రవికుమార్, ఎన్ రాజేంద్ర, సిటీ సెక్రెటరీ ఏవి కృష్ణ కుమార్, జాయింట్ సెక్రెటరీ శంషుద్దీన్, మహిళా వింగ్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు కే స్వర్ణలత, మహిళా ఛైర్ పర్సన్ ఎల్ నవోదయ కన్వీనర్ జి లక్ష్మి, అంజనాదేవి, సుమన్, లత, సౌజన్య, జిల్లాలోని మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు

కోట, మార్చి 7 ప్రభాతవార్త 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కోట మండలంలో ఆరు కేంద్రాల్లో జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి-1 శిరీష తెలిపారు. శనివారం ఆమె 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ కోటలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, ప్రగతి పాఠశాల, విద్యానగర్‌లోని బాలభారతి స్కూల్, చిట్టేడులోని ఎస్టీ గురుకుల పాఠశాల పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కస్టోడియల్ అధికారులుగా సిహెచ్ గోపి, ఎం.రాజ్‌కుమార్‌లను నియమించినట్లు తెలిపారు. సెట్-1 ప్రశ్నాపత్రాలు కోట పోలీసుస్టేషన్‌కు చేరాయని చెప్పారు.

మహిళలను గౌరవిద్దాం. సమాన హక్కులు కల్పిద్దాం
డాక్టర్ వి. సుజాత

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త-వైద్యం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో డిఎం.హెచ్‌ఓ డాక్టర్ వి. సుజాత మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజంలో మహిళల పాత్రను గుర్తుచేసుకునే ప్రత్యేకమైన రోజు అని అన్నారు. మహిళలు కుటుంబం, సమాజం, విద్య, విజ్ఞానం, రాజకీయాలు వంటి అనేక రంగాల్లో గొప్ప సేవలు చేస్తున్నారని, తల్లి, అక్క, చెల్లి, గురువు వంటి అనేక పాత్రల్లో మహిళలు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేస్తారని. ఈ రోజు మహిళల కష్టాన్ని గౌరవించడం, వారికి సమాన అవకాశాలు ఇవ్వడం మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మహిళలను గౌరవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం పిఎంపి, రూడ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ సుజాతను ఘనంగా సన్మానించారు. హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, పివి.రమణయ్య,యు.శేఖర్,ఎన్. ప్రసాద్,సి.వీరయ్య,యు.రామదాసు, జి.జగన్ మోహన్‌రావు, సి. సాయిమురళి, కె.సుభాష్‌చంద్రబోస్,యన్.మాలిని,టి.శంకరమ్మపి.పద్మావతి పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై ఊరేగిన శ్రీ ప్రసన్నుడు



బిట్రగుంట మార్చి 7 ప్రభాతవార్త బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి అశ్వ వాహనంపై కొండ బిట్రగుంట, పాత బిట్రగుంట పురవీధుల్లో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు.

గీతాంజలిలో అట్టహాసంగా జాతీయ సాంకేతిక సదస్సు



కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ సాంకేతిక సదస్సు 2కే26 అట్టహాసంగా నిర్వహించారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు తెలంగాణ, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర నుంచి సుమారు 300 పైగా విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక సదస్సులను, వర్క్‌షాప్‌లను ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. ఆధునిక డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, మిషన్ లెర్నింగ్ వంటి సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ వంటి కోర్ రంగాలకు రాబోయే రోజుల్లో ఉద్యోగ భవిష్యత్తు ఉందన్నారు. ఆగ్నేయ ఆసియా నుంచి త్వరలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమ భారత్‌కు తరలివస్తుందన్నారు. ఆ సమయంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్ రంగాలకు డిమాండ్ పెరుగుతుందన్నారు. అడ్మిషన్ డీన్ డాక్టర్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి జాతీయ సాంకేతిక సదస్సులు విద్యార్థులు తమ సాంకేతిక సదస్సులు విస్తృంగా ఉపయోగపడతాయన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ఫాస్ట్ టైపింగ్ నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సదస్సులో దేశావ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 200పైగా సాంకేతిక పరిశోధన పత్రాలను సమర్పించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావన్‌కుమార్ రెడ్డి తెలిపారు.

చేజర్ల పరామర్శ

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు గూటూరు శ్రీధర్‌నాయుడు మా తృమూర్తి రమాదేవి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు శ్రీధర్ నాయుడు కుటుంబ సభ్యులను శనివారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పరామర్శించి తన సాను భూతి తెలిపారు. టీడీపీ నాయకులు శివకుమార్, విజయ్, నరసింహ, ఉన్నారు.

పప్పు దినుసుల సాగుపై రైతులుకు అవగాహన

పొదలకూరు, మార్చి 7, ప్రభాతవార్త పొదలకూరు మండల పరిధిలోని సురాయపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పప్పు దినుసుల సాగును ప్రోత్సాహించుట పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్త ఎ. ప్రసన్న రాజేష్ మాట్లాడుతూ రబీ వరి పంట కోత అనంతరం పప్పు దినుసుల పంటలు ఐన మినుము, పెసర అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను సాగు చేయుట ద్వారా అధిక దిగుబడిని సాదించొచ్చు అని తెలిపారు. నాణ్యమైన మినుము రకాలైన టిబిజి 104 చిన్న పావని వ్యవసాయ పరిశోధన స్థానంలో అందుబాటులో ఉన్నది అని తెలిపారు. వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శివ నాయక్ మాట్లాడుతూ ఒక ఎకరా వరి పంట సాగు చేయు నీటితో సుమారుగా 2 నుండి 3 ఎకరాల అపరాల పంటను సాగుచేయవచ్చు, వరి కోత అనంతరం మినుము, పెసర సాగు చేయుట వలన వేసవిలో భూమిలో కార్బనంను నిల్వ చేయొచ్చు అని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్,ఏ ఈ ఓ రాజ మోహన్ రెడ్డి, వివిఎ ప్రణీత్, ఛాంపియన్ రైతు దామినేని పెంచలయ్య, కేతుల మహేష్, చంద్ర రవి, గంగనబోయిన పెంచలయ్య, గంగనబోయిన మహేష్, పెంచాల రెడ్డి, శ్రీకాంత్ , నల్లబాలెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డి పాలెంలో రెవెన్యూ గ్రామ సభ

- రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

తోటపల్లి గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త: మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామ పంచాయతీలో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తహసీల్దార్ సుధీర్ సమక్షంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుధీర్ మాట్లాడుతూ రైతుల భూమి హక్కులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా భూమి సంబంధిత సమస్యలు తగ్గి, రైతులకు రుణాలు మరియు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు. గ్రామ సర్పంచ్ కదురు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న భూమి సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పంచాయతీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సేవలు గ్రామస్థులకు నేరుగా అందించేందుకు ఇటువంటి రెవెన్యూ గ్రామసభలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. స్థానిక వీఆర్వో తిరువల్లూరు రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామసభకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూమి సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

మహిళలకు సమాజంలో సముచిత గౌరవం దక్కాలి

- పచ్చదనం పెంచడం లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు తలపెట్టండి

- బీఎస్ఎన్ఎల్ ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 7, ప్రభాతవార్త సమాజంలో స్త్రీ పురుషులు సమానం అనే భావన సరికాదని ఎవరి ప్రతిభా పాటవాలు వారికుంటాయని అన్ని రంగాలలో పురుషులతో వారు సంపూర్ణ స్థాయిలో పోటీ పడి విజయం సాధించినప్పుడే అలాంటి సమానత్వం సిద్దిస్తుందని బీఎస్ఎన్ఎల్ ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. నెల్లూరులోని బీఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వేడుకగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగులందరికి పంచిపెట్టారు. మహిళా ఆఫీసు సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆయనను కార్యాలయంలోని మహిళా ఉద్యోగులంతా ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీలో స్త్రీ పాత్ర కొనియాడదగిందన్నారు. కుటుంబంలో మహిళ బాగుంటే సమాజం బాగుంటుందన్నారు. ఇంటా బయట తన ధర్మాన్ని పాటిస్తూ సేవలందించడం స్త్రీ మూర్తికే దక్కిందన్నారు. కుటుంబంలోనూ ఉద్యోగ బాధ్యతల్లోనూ ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను తట్టుకొని సమయానుకూల నిర్ణయాలు తీసుకోవడంలో స్త్రీ పాత్ర ఊహించలేనిదని అభిప్రాయపడ్డారు. సమాజంలో అందరూ స్త్రీలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లాంటి ముఖ్యమైన రోజుల్లో గుర్తుండిపోయే సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆత్మ సంతృప్తిని పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ మహిళా నేతలు, మీడియా కోఆర్డినేటర్ రాణి పాల్గొన్నారు.

జలదంకి2 ఫోటో పంపడమైనది

కెయురోడ్‌పై కారు,మోటార్‌సైకిల్‌డి ఇద్దరికి గాయాలు



జలదంకి, మార్చి7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన జలదంకికి సమీపంలో కెయురోడ్‌పై శనివారం కారు,బైక్ డీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలైనాయి. ఈఘటనకు సంబందించి స్తానికుల కదనం మేరకు మేదరమెట్ల పాళెంకు చెందిన ఎం నరసింహం,భాగ్యలక్ష్మిలు కలిగిరి నుంచి కావలివైపు వెళుతుండగ అదే సమయంలో పంచాయతిరాజ్ డిఇ మణికుమార్ కావలినుంచి జలదంకి వైపు తన కారులో వెళుతు న్నాడు. సరిగ్గా లింగరాజ్ అగ్రహారం క్రాస్‌రోడ్ వద్దకు వచ్చే సరిగి రెండు వాహనాలు ఎదురెదురుగ డీకొన్నాయి. దీంతో కారు ఎడమవైపు కలువలోకి దూసుకెళ్ళగ,బైక్‌పైన వున్న నరసింహులు,భాగ్యలక్ష్మిలకు గాయా లైనాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కావలి ఏరియావైద్యశాలకు తరలించారు.

లైన్ మ్యాన్ పాత్ర కీలకం

- విద్యుత్ శాఖ ఈఈ నరేంద్ర రెడ్డి

గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త విద్యుత్ పంపిణీ వ్యవస్థలో లైన్ మెన్ల పాత్ర కీలకమని విద్యుత్ శాఖ ఈఈ నరేంద్ర రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలు లో ఘనంగా లైన్ మెన్ల దినోత్సవాన్ని నిర్వ హించారు. మాట్లాడుతూ విద్యుత్ సంస్థకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది పిల్లర్ లాంటి వారని కొనియాడారు. వారి శక్తి సామర్థ్యాలతో సంస్థ అభివృద్ధిలో లైన్ మెన్‌లు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. లైన్ మెన్‌లకు సేఫ్టీ పరికరాలను అందచేశారు. డిప్యూటీ ఈఈ చిన్నయ్య, ఏ. ఈలు శ్వేత, అనంతరావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవానికి ఎమ్మెల్యే రాక

కొడవలూరు,మార్చి 7 ప్రభాతవార్త: మండలంలోని నార్త్ రాజుపాలెం పంచాయితీ ఏఎంసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రానున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో మచ్చల జింక మృతి

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : ఆహారం కోసం జనావాసాల వైపు వస్తున్న ఓ మూగ జీవికి గుర్తు తెలియని వాహన రూపంలో మృత్యువుకు బలైంది. ఈ విషాదకరమైన సంఘటన కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. గంగవరం కాలువ, బాంబే జాతీయ రహదారి సమీపంలో ఓ మచ్చల జింక రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం జింకను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన జింక అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. రక్తపుమడుగులో ఉన్న జింకను గమనించిన స్థానికులు వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని జింక మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆహారం, నీటి కోసం అడవి నుంచి బయటకు వచ్చి ఇలా మూగజీవి ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

CHANGE OF SUR NAME
I, SYDDAD JASMIN (OLD NAME), D/o SAYYAD BABU Residing at Auto Nagar Colony, Padarupalli, Nellore - 524004, SPSR Nellore District, (A.P) Hereby declare that I Have changed my surname as **SAYYAD JASMIN (NEW NAME)**

CHANGE OF SUR NAME
I, SYDDAD MABJAN (OLD NAME), W/o SAYYAD BABU Residing at Auto Nagar Colony, Padarupalli, Nellore - 524004, SPSR Nellore District, (A.P) Hereby declare that I Have changed my surname as **SAYYAD MABJAN (NEW NAME)**

CHANGE OF SUR NAME
I, SYDDAD BABU (OLD NAME), S/o SAYYAD KALESHA SAHEB Residing at Auto Nagar Colony, Padarupalli, Nellore - 524004, SPSR Nellore District, (A.P) Hereby declare that I Have changed my surname as **SAYYAD BABU (NEW NAME)**

శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు

బుచ్చి మార్చి 7 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా విద్యార్థుల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి వ్యవహరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు నేడు మహిళలు అన్ని రంగాలలో ఎదిగారని స్వాభిమానంతో దేశ భక్తితో తమ కుటుంబాలను కూడా అదే స్థాయిలో ఎదగాలని కోరారు. సమాజ అభ్యున్నతికి ఎందరో మహిళలు కృషి చేశారని మనం కూడా మన కుటుంబాలను చూసుకుంటు మన పిల్లలను సమాజంలో మంచి మార్పుకోసం కృషి చేయాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ నేతలనూతల శ్రీదర్ మాట్లాడుతు ఈ పాఠశాలలో చదివి మెడిసిన్ పూర్తి చేసిన డాక్టర్ వర్ణజోస్తుల మోహనకృష్ణనను అభినందించారు. ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరక్టర్ నేతనూతల శైలజా,ప్రిన్సిపల్ సురేఖ,గిరిజ, అనిత,మాధవి, విజయలక్ష్మీ, రాజేశ్వరీ, మీర్జాను, అమీర్ తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయి నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలి

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : విద్యార్థినులు ప్రాథమిక స్థాయి నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్బంగా పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు న్యాయవ్యవస్థ, చట్టాలు, ప్రాథమిక హక్కులు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు సమయాన్ని వృథా చేసుకోకుండా తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. సింపతి వద్దని, మానవత్వం కావాలని ఈ సందర్బంగా విద్యార్థినులకు తెలియజేశారు. న్యాయవ్యవస్థ అనేది ప్రత్యేక స్వయంప్రతిపత్తి కలిగినది అన్నారు. న్యాయస్థానం ముందు ధనిక, పేద అనే తారతమ్యం ఉండదని ప్రతి ఒక్కరూ సమానమే అన్నారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు న్యాయవ్యవస్థను ఆశ్రయించాలన్నారు. ఈ సందర్బంగా విద్యార్థినులకు కోర్టులో ఏ విధమైన తీర్పులు చెబుతారు.. ఎలా వాదిస్తారు అనే విషయాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులురాలు పర్వీన్, కోర్టు ఉద్యోగులు ఉన్నారు.

ఉత్సాహంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారన్నారు. సామాజిక అభివృద్ధికి పురు షులతో సమానంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఇంజనీర్లగా, సైంటిస్టులుగా, ఐఏఎస్, ఐపీఎస్‌లలో కూడా మహిళలు తమ సామర్థ్యాన్ని శక్తిని చాటుకుంటున్నార న్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి. మహిళా ఉపాధ్యా యులు వివిధ ఆటల పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్బంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు గీతామాధురి, సీఆర్‌ఎంటీ ఉషలను ప్రధానోపాధ్యాయురాలు శాలువా, పుష్పగుచ్ఛం, గిఫ్ట్‌తో ప్రత్యేకంగా అభినందించారు.

తహసిల్‌దార్ కార్యాలయం ఎదుట టిడిపి నేత నిరసన

తిరిగి తిరిగి ఓపిక నసించిందని ఆవేదన

జలదంకి, మార్చి7, ప్రభాతవార్త: అధికార తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు కంచర్ల వినోద్ నాయుడు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగి సం చలనం రేకెత్తిం చాడు. మధ్యాహ్నం వేళ కంచర్ల తీవ్రవేదనతో ఇక నాకు ఓపికలేదు తిరిగి,తిరిగి విసుగె త్తి పోతుందినాకే ఇలావుంటే,సామాన్యరైతుల కడగండ్లు ఏలావుంటాయో ఊహకందనిదని విచారం వ్యక్తం చేశాడు. తిమ్మసముద్రం గ్రామంలో ఓ పొలం వివాదం నడుస్తుంది. దానిపై పోలీ సులకు ఫిర్యాదుచేస్తే క్లారిటికై వారు తహసీల్దార్ కార్యాలయంలో వివరణ కోరివున్నారు. ఆవిషయమై కార్యా లయ అదికారులు తీవ్ర నిర్లక్ష్యంవహిస్తు జాప్యం చేస్తున్నారని వినోద్‌నాయుడు ఆరోపణ. ప్రతిరోజు కార్యాలయానికి రావడం కనీసం పట్టించుకోకపోవడం తంతుగ మారిందని ఆయనపెదవివిరు స్తున్నా డు. ఈక్రమంలో కార్యాలయానికి విచ్చేసిన ఆయన అదికారుల తీరుకు తీవ్రమనస్తాపం చెందాడు. కార్యాలయం ఎదుట బైటాయించాడు. న్యాయం కావాలని నినదిం చాడు. ఈహటాత్ మరిణామానకి కంగు తిన్న సిబ్బంది పరుగునవచ్చి విరమించాలని కోరారు. అయిన వినో ద్‌నాయుడు భీష్మించుకోవడంతోఏంచేయాలో పాలుపోక వారు కంగారుపడ్డారు. ఎలాగోల బ్రతిమాలి కంచర్లను శాంతింపచేయడంలో సఫలీకృతం అయ్యారు. దీంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. ఈఘటన మండలంలో తీవ్ర చర్చనియాంశమైంది.

కిమ్స్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు, మార్చి 7, ప్రభాతవార్త -వైద్యం నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. సుజాత పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించుకుంటారు. సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించి, వారి సాధనలను గౌరవించడానికి ఈ రోజు ఒక ప్రత్యేక సందర్బంగా నిలుస్తుంది. కుటుంబం, విద్య, వైద్యం, సేవారంగం, పరిపాలన వంటి ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభతో ముందుకు సాగుతూ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసినటువంటి మన నెల్లూరు జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.మాధవి మాట్లాడుతూ మహిళల సాధికారిత, సమాన హక్కులు, వారి సంక్షేమంపై అవగాహన కల్పిం చడం ఎంతో ముఖ్యం. మహిళలకు గౌరవం, భద్రత, అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. మహిళల అంకితభావం, కృషి, సేవా భావం సమాజాన్ని ముం దుకు తీసుకెళ్తున్నాయి. అందువల్ల ప్రతి మహిళకు గౌరవం ఇవ్వడం, వారి ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ప్రస్తుత రోజులలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం గురించి ప్రశంసించారు. కేవలం గృహానికి పరిమితం కాకుండా మగవారితో సమానంగా కుటుంబ బాధ్యతలలో తమ వంతు పాత్ర పోషిస్తున్నందుకు అభినందించారు. ప్రోత్సాహం అందిస్తే మహిళలు ఏ విధంగా ఎదగగలరని అనే విషయంలో అనేక రంగాలలో మహిళా సాధికారిత ఫలాలు మనం చూస్తూనే ఉన్నాము. మహిళలు ఇతరులపై ఆధారపకుండా తమ జీవితాలను తాము నియంత్రించుకోగలిగే విధంగా తమ సవాళ్ళను తామే పరిష్కరించుకునే విధంగా సాధికారిత చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా నిర్వహించిన ఇండోర్ గేమ్స్,కల్చరల్ ఫోగ్రామ్స్, మోనో యాక్షన్ మొదలగు వాటిలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, నర్సింగ్, ఇతర మహిళా సిబ్బంది యొక్క గొప్పతనాన్ని, వారు సాధించిన విజయాలను, వారి యొక్క పని తీరును వివరించారు. ఆనందోత్సాహాల మధ్య కేక్‌ను కట్ చేసి వారి యొక్క వృత్తి పరమైనటువంటి ఒత్తిడికి దూరంగా ఈ రోజు మహిళా దినోత్సవ సంబరాలను దిగ్విజయంగా జరుపుకున్నారు. మహిళల గురించి ఉపన్యసిస్తూసమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలకు నివారణల గురించి చర్చించారు. కిమ్స్ హాస్పిటల్ యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ, డాక్టర్ టిజి లక్ష్మీ దుర్గ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్, డాక్టర్ సంఘ మిత్ర న్యూరాలజిస్ట్, డాక్టర్ అభియనరెడ్డి న్యూరాలజిస్ట్, డాక్టర్ హిమా బిందు పిడియాట్రిక్స్, డాక్టర్ మోహన సాయి రూప గైనకాలజిస్ట్, డాక్టర్ కావ్య అనస్థిషియాలజిస్ట్, డాక్టర్ పల్లవి ఇంటెన్సివిస్ట్, డాక్టర్ వన్య ప్లాస్టిక్ సర్జన్ప్లాస్టిక్ సర్జన్, డాక్టర్ సుభాష్ శ్రీ అనస్థీషియాలజిస్ట్, డాక్టర్ గులాబీ డెర్మటాలజీ, డాక్టర్ వరలక్ష్మీ రేడియాలజిస్ట్, డాక్టర్ వైష్ణవి క్రిటికల్ కేర్, డాక్టర్ జ్యోతిర్మయి ఎమర్జెన్సీ మెడిసిన్, నర్సింగ్ సూపరింటెండెంట్, ఇతర సీనియర్ సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది, హౌస్ కీపింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కిమ్స్ హాస్పిటల్లో పని చేస్తున్న యావన్మంది మహిళా సిబ్బంది వారి యొక్క ప్రతిభను, కార్య నిర్వహణలో వారు చూపిస్తున్నటువంటి అంకిత భావాన్ని కరుణ, చొరవను కొనియాడారు. కిమ్స్ హాస్పిటల్ మహిళా సిబ్బందికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

కలువాయిలో సాధారణ సర్వసభ్య సమావేశం

కలువాయి మార్చి 7 ప్రభాతవార్త ఎంపిడిఒ కార్యాలయం నందు శని వారం ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్నఅధి కారులు మండలంలో జరుగుతున్న జర గవల సిన పలుఅభివృద్ధి పనులు గురిం చి స మావేశందృష్టికి తీసుకొనివచ్చారు. జడ్ పిటిసి బులగాలకులఅనీల్‌కుమార్‌రెడ, ఎంపిడిఒ కైలజా,పలు గ్రామా లసర్పం చ్‌లు,ఎంపిటిసిలు,పాల్గో న్నారు.

కోవూరు నియోజకవర్గం తొలి మహిళా శాసనసభ్యురాలు

ఆదర్శ మహిళ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి

బుచ్చి మార్చి 7 ప్రభాతవార్త ఎంతో మంది ఉద్దండులు పరిపాలించిన కోవూరు నియోజకవర్గంలో తొలిసారి మహిళా ఎమ్మెల్యేగా 50 వేలు పై చిలుకు ఓట్లు సాధించి స్త్రీశక్తి చాటిచెప్పిన ఆదర్శ మహిళ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అని వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆమె మాట్లాడుతు ఎమ్మెల్యే గా తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టి ఎంతో అనుభవం ఉన్న వారి కన్నా మిన్నగా తన గళం వినిపిస్తున్న ఆదర్శ ఎమ్మెల్యే అని ఆమె ప్రశంసించారు. కోవూరు నియోజక వర్గంలో అనేక సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తు ముందుకు తీసుకొని వెళుతున్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు కేవలం రాజకీయాలకు పరిమితంగా కాకుండా ధానదర్మాలు చేస్తు,ఆధ్యత్మిక విషయాలలో పూర్తి స్థాయిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఆదర్శ దంపతులు అని ఆమె కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేమిరెడ్డి దంపతులకు దొడ్ల విజయలక్ష్మీ శుభాకాంక్షలు తెలియజేశారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అమూల్యం

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చేజర్ల మార్చి 7 ప్రభాతవార్త ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారతకు,సమాన హక్కులకు ప్రతీకగా నిలుస్తుందిజ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అంత్యంత ముఖ్యమైనదని ఈరోజు గుర్తు చేస్తుంది. మహిళలు కుటుంబ పరిమితులను దాటి విద్య, విజ్ఞానం రాజకీయాలు,క్రీడలు వ్యాపారం వంటి అనేక రంగాల్లో విశేష ప్రతిభ కనబరిస్తు దేశాభివృద్ధికి తోడ్పడుతున్నారు. ఈ సందర్భంగా ఆరోజున పలువురు మహిళా సంఘాలు మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. మహిళల హక్కులు సమాన అవకాశాలు,భద్రత సాధికారత వంటి అంశాలపై అవాహన కార్యక్రమాలు జరుపుతారు. సమాజంలో విశేష సేవలు అందించిన మహిళలను ఈ సందర్భంగా సత్కరిస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధనలను గౌరవించడమే కాకుండా సమాజంలో మహిళలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేసే ప్రత్యేక దినంగా నిలుస్తుంది

కనుల పండువగా తెప్పోత్సవం

బిట్రగుంట మార్చి 7 ప్రభాత వార్త మండలం కొండ బిట్ర గుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది కావలి శాసనసభ్యులు దివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి కార్య నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

టిడ్కో గృహాల్లో కార్డెన్ అండ్ సెర్చ్

గూడూరు రూరల్, మార్చి 7, ప్రభాతవార్త కొత్త వ్యక్తులు సంచరిస్తున్న, ఎక్క డైనా గంజాయి అక్రమ రవాణా చేస్తుంటే ఆ సమా చారాన్ని స్థానికులు పోలీ సులకు వెంటనే తెలియజేయాలని గూడూరు ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ సూ చించారు. గూడూరు రెండవ పట్టణ సమీపంలోని టిడ్కో అపార్ట్మెంట్ గృహల వద్ద ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వ హించారు. నివాసాల్లో ఉంటున్న వారి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, యువకులు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, నివాసాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కల్పించిన సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం వారి వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ శేఖర్ బాబు, ఎస్సైలు మనోజ్ కుమార్, తిరుపతయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ ఉల్లాసంగా ఉత్సాహంగా మహిళా క్రీడా పోటీలు

నెల్లూరు కలెక్టరేట్,మార్చి 7,ప్రభాతవార్త శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో జడ్పీ కార్యాలయ మహిళా ఉద్యోగినిలు పాల్గొని ఉత్సాహంగా క్రీడలుఆడారు. ఆనంఅరుణమ్మ ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషమని ఉద్యోగి నిలందరూ కొనియాడారు రింగ్, చెస్, కబడి, కోకో, రన్నింగ్, తదితర పోటీల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా మహిళా ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారు.

నాట్యం లయతో కూడిన ప్రాచీన కళా రూపం

- నాట్యం చేస్తున్న జడ్పీ పరిపాలన అధికారి విజయరాణి

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 7, ప్రభాతవార్త జిల్లా ప్రజా పరిషత్ నెల్లూరు కార్యాలయంలో జరుగు తున్న మహిళా దినోత్సవ క్రీడల పోటీలలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ కా ర్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఏ. విజయ రాణి ఆరుపదులు వయస్సులో ఉన్న తన నాట్యంతో అందరినీ ఆశ్చర్య పరిచింది. విజయ రాణికి ప్రస్తుతం 61వ సంవత్సరాలు, ఇంకో ఏడాదికి పదవి విరమణ తీసుకుంటున్న సమయంలో మహి ళా దినోత్సవం సందర్భంగా తమ భరత నా ట్యంతో అందరి మనసులు పొందారు. జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది మొత్తం ఈమె నాట్యానికి ఆశ్చర్యపోయరు.

టిడ్కో గృహాల్లో కార్డెన్ అండ్ సెర్చ్

గూడూరు రూరల్, మార్చి 7, ప్రభాతవార్త కొత్త వ్యక్తులు సంచరిస్తున్న, ఎక్క డైనా గంజాయి అక్రమ రవాణా చేస్తుంటే ఆ సమా చారాన్ని స్థానికులు పోలీ సులకు వెంటనే తెలియజేయాలని గూడూరు ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ సూ చించారు. గూడూరు రెండవ పట్టణ సమీపంలోని టిడ్కో అపార్ట్మెంట్ గృహల వద్ద ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వ హించారు. నివాసాల్లో ఉంటున్న వారి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఎస్పి గిరిధర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని, యువకులు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, నివాసాల నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కల్పించిన సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం వారి వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ శేఖర్ బాబు, ఎస్సైలు మనోజ్ కుమార్, తిరుపతయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రగతిలో సరికొత్త మైలురాయి

మహిళా దినోత్సవం శుభాకాంక్షలు: స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు,మార్చి 7 ప్రభాతవార్త : ప్ర పంచవ్యాప్తంగా మహిళలు సాధిం చిన సామా జిక, ఆర్థిక సాంస్కృతిక విజయాలను గుర్తించ డానికి జరుపుకోవడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం చాలా ముఖ్యమైన రోజు అని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. ఈ రోజు ప్రతి స్త్రీ తమ సమానత్వం న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తుంది. సైన్స్, కళ, రాజకీయాలు వ్యాపారం వంటి వివిధ రంగాలలో తమ ప్రతిభనుచూపించిన మహిళలను మహిళాదినోత్సవం రోజున వివిధరకాలఅభినందనలు, సన్మానాలు, జరుపు కుంటారు కాబట్టి మండలంలోఉన్న మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవం శుభాకాంక్షలు.

జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో పీఆర్ఎన్ విద్యార్థుల ప్రతిభ

కోవూరు, మార్చి 7 ప్రభాతవార్త : అం తర్జాతీయ మహిళా దినోత్సవ వా రోత్స వాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారత వ్యాసరచన పోటీల్లో కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎన్. మెర్సీ అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహుమతుల వేడుకల్లో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల చేతుల మీదుగా బహుమతి కైవసం చేసుకున్నారు.ఆ ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని మెర్సీ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని తమ పాఠశాల పేరు ప్రతిష్టతలను మరింత ఇనుమడింపజేసిందన్నారు.ఉపాధ్యాయులుమెర్సీని ప్రత్యేకంగా అభినందించారు.

డాక్టర్ రామస్వామి హాస్పటల్ నందు యూరాలజీ విభాగం ప్రారంభం

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : పట్టణంలోని డాక్టర్ రామస్వామ సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి నందు యూరాలజీ విభాగాన్ని ప్రారంభించినట్లు హాస్పిటల్ బాధ్యులు ప్రముఖ ఆర్థోస్పెషలిసుట డాక్టర్ రామస్వామి శనివారం తదెలిపారు. అనంతరం యూరాలజిసు(కిడ్నివ్యాధి నివు ణులు) డాక్టర్ రాశి వీరయ్యగౌడ్ మాట్లా డుతూ కిడ్నీల రాళ్ళు, మూత్రపిండాల రాళ్ళు, పురుషలల్లో సెక్సువల్ రిలేటెడ్ మూత్రంలో రక్తము పురుష జనన సంబంధిత వ్యాధులకు మంచి వైద్యం అందించబడుతుందని తెలిపారు. వీర్యనాళాలు బ్లాక్, మూత్రం ఆపుకోలేకపోవడం, మూత్రం రావడం నిలిచిపోయి కిడ్నీ ఉబ్బడం వంటి సమస్యలకు వైద్యం అందిచబడునని తెలిపారు. పట్టణంలో మొట్టమొదటి సారిగా లేజర్ ట్రీట్మెంట్ కిడ్నీకి సంబంధించి కోతలేని ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని కావలి, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళా దినోత్సవం శుభాకాంక్షలు సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ

విడవలూరు, మార్చి 7 ప్రభాత వార్త: అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా, దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న హక్కులను స్మరించుకుంటూ, మహిళా సాధికారతను జరుపుకుంటు న్నామని దండిగుంట సర్పంచ్ బెల్లంకొండ సుప్రజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేడు మహిళలు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారు. ఇంటా బయటా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారు. 2026 మహిళా దినోత్సవం సందర్భంగా,కష్టాలను అధిగమించి,ఆదర్శంగా నిలిచిన మహిళలను అభినందిద్దాం అనిసర్పంచ్ సుప్రజ అన్నారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలి

- ఎడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్



గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త గూడూరు రెండవ పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ భవనంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి 7వ అదనపు జిల్లా జడ్జి కె.వెంకట నాగ పవన్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం భారత రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపొందించబడ్డాయని, మన సనాతన సంస్కృతిలో వారు ప్రముఖ పాత్ర వహించారని, పరాయి స్త్రీలో తల్లిని చూడాలని మన సనాతన ధర్మం చెప్తుందని తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తూ ముందంజలో ఉన్నారని, వారిని గౌరవిస్తూ ప్రాధాన్యత కల్పించాలని వ్యాఖ్యానించారు. కేక్‌ను కట్ చేసి మహిళా సిబ్బం దికి అంద జేశారు. ఏపో జి.ప్రసన్న లక్ష్మి, సీనియర్ అడ్వ కేట్లు అరవ పార్వతయ్య, ఎ. కోటేశ్వరరావు, షేక్ మహబూబ్ బాషా, రాజగోపాల్, చరిష్మా, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండలానికి రానున్న రామచంద్రయాదవ్

కలువాయి మార్చి 7 ప్రభాతవార్త బిసివై పార్టీ వ్యవస్థాపకులు బోడే రామచంద్రయ్యయాదవ్ నేడు మండలంలోని పర్లకొండ గ్రామంలో సందర్శించనున్నట్లు భారత చైతన్య యువజన పార్టీనెల్లూరు జిల్లా యూత్ కన్వీనర్ పామూరు హరినాద్ ఒక ప్రకటనలో తెలిపారు.పర్లకొండ గ్రామంలో హరినాద్ ఆహ్వానం మేరకు కార్యక్ర మంలో రామచంద్రయ్యయాదవ్ పాల్గోనన్నట్లు ఆయన తెలిపారు. బిసివై పార్టీ నాయకులు,కార్యకర్తలు యువకులు ఈ కా ర్యక్రమంలోపాల్గోని అధినేత పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : మహిళలు నేటి సమాజంలో పురుషుల కన్నా మిన్నగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కావలి మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య సిహెచ్ వెంకటసుబ్బయ్యలు తెలిపారు. మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాళా సిఆర్ఎం టీచర్లు, ఆఫీసుల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు బి.గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ మహిళలకు రక్షణ చట్టాలు, భద్రతా హక్కులు తదితర విషయాలపై వివరించారు. బాల్యవివాహాలుజరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైఉందనితెలిపారు.కార్యాలయ సిబ్బందిశేషయ్య పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించే దిశగా ముందుకు సాగాలి

కావలి, మార్చి 7 ప్రభాతవార్త : మహిళా సాధికారత సంపూర్ణంగా సాధించే దిశగా సమాజం ముందుకు సాగాలని మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు వక్తలు పిలుపునివ్వడం జరిగింది. ఉమన్ పోర్స్ కలయిక విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలయిక విజ్ఞాన కేంద్రం నందు నేటి సమాజంలో మహిళా సాధికారత అనే అంశంపై చర్చావేదిక జరిగింది. ఈ చర్చకు రిటైర్డు బ్యాంక్ మేనేజర్ బి.చంద్రశేఖర్ సందానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విభాగంలో బాలురు, బాలికలకు విడివిడిగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉమెన్ పోర్స్ కన్వీనర్ శారద మాట్లాడుతూ మహిళల హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఫలితమే అప్పటినుంచి మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుటున్నటుల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, పార్వతీశంకర్, జి రాంప్రసాద్, జి.లావణ్య శారద బాలయ్య చంద్రశేఖర్ లావణ్య రాంప్రాసద్ దంపతులను వారిసేవలను గుర్తించి జమయాత్ ఇస్లామి ఈ హింద్ మహిళా విభాగం ప్రతినిధులు పాతిమా నూర్జహాన్ ఇతర సభ్యులు బృందం ఘనంగా సత్కరించారు.